REGD. NO. A. 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 9-12-60

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 49

## పరిమితుల బిల్లులో మార్పులు

ఆంధ్ర శాసనసభలో పాసై, రాష్ట్రపతి ఆమోద ముద్రకొరకు పంపబడిన ఆంధ్ర భూ పరిమితుల బిల్లులో ప్రణాళికా సంఘానికి కొన్ని లోట్లు కన్పించినవని, ముఖ్యంగా యీ చట్టం ఇంతకుముందు జరిగిన భూమి మార్పిడులకు వర్తించకుండడం ఒకటని, బినామీ మార్పులను రద్దుచేయాలనేది ప్లానింగ్ కమిషనువారి ఉద్దేశ్యమని తెలుస్తున్నది. ఈ విషయమై చర్చించుటకు రాష్ట్రమంత్రులు ఢిల్లీకి అహ్వానింపబడినారు. ప్లానింగు కమిషన మాట చెల్లితే, పెద్దరైతులు చాల నష్టానికి గురియై, రాష్ట్రంలో తీవ్ర అలజడికి కారణ మౌతుంది. ఎన్నికలు సమీపిస్తున్న యీ సమయంలో, స్వతంత్ర పార్టీ బల సమీకరణ జరుగుతున్న యీ తరుణంలో రైతులోకంలో యింత అసంతృప్తిని కాంగ్రెస్ కొనితెచ్చుకుంటుందా? అంత సాహసానికి పూనుకొకపోవచ్చు. ఏదైనా మార్పులు సూచించదలిస్తే, అది చట్టంగాక ముందే జరిగివుంటే బాగుండేది.

### ఫ్రంటునాయకులు ఇప్పటివరకు సంపాదించిన విజయాన్ని

# మంత్రివర్గ పునర్నిర్మాణంలోగూడా సాధిస్తారా?

## శ్రీ జె. వి. నరసింగరావు మాత్రం మంత్రిఅయ్యే అవకాశం

### శ్రీ సూర్యచంద్రరావు అభ్యర్థిత్వం విషయంలో పరాజయంపొందిన శ్రీ పి. వి. జి. రాజు

★ మా హైదరాబాదు విలేఖరి ★

ఎట్టకేలకు ఏకగ్రీవంగా నరోత్తమరెడ్డిగారి రాజీనామా ఆమోదం, కళ్యాంరాజుగారి ఎన్నిక జరిగాయి. ఇంతటితో ప్రదేశ్ కాంగ్రెసులో కలహాలన్నీ సమసిపోయాయని భావించడానికి వీల్లేదు. ఇందుకు కళ్యాంరాజుగారు ఎన్నికైన అనంతరం ఆయన్ను అభినందిస్తూ ఆర్థికమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్సు మంత్రి అల్లూరి సత్యనారాయణరాజుగార్లుచేసిన ప్రసంగాలే తార్కాణం. కళ్యాంరాజుగారు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడుగా అవలంబించే వైఖరి, విధానాలుబట్టి ఆయనకు కాంగ్రెసువాదులు యిచ్చే సహకారం ఆధారపడివుంటుందని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. కళ్యాంరాజుగారికి నిర్నిబంధంగా తమ సహకారముంటుందని "వారికి బ్లాంక్ (ఖాళీ) చెక్కు యిస్తున్నాను" అని అల్లూరివారు చెప్పారు.

ఈ ధోరణికి అనుకూలంగానే ప్రదేశ కాంగ్రెసులోని పుథయవర్గాలు ప్రవర్తిస్తున్నాయి. పూర్వపు యూనిటీఫ్రంట్‌కు, ఇప్పటి ఫ్రంట్‌కు చాలా తేడావుంది. ఇప్పుడు చాలా బలహీనంగావుంది ఫ్రంట్. అయినా, ఫ్రంట్ నాయకులు యిప్పటివరకు విజయం సంపాదించారనే చెప్పాలి. వారు కోరినట్టే నరోత్తమరెడ్డిగారి నిష్క్రమణ జరిగింది. కళ్యాంరాజుగారు ఎన్నిక అయ్యారు. ఆయన అధికారకపెట్టిన మూడుషరతులను పుకపంపారించుకున్నారు. అయితే యికముందు వీరి రెండవకోరికయైన మంత్రివర్గ పునర్నిర్మాణం విషయంలోకూడా విజయం సాధిస్తారా అనేది ప్రశ్న. ఈవుద్దేశంతోనే ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ్యుల శీతాకాల సమావేశం సందర్భంలో నానా విధోపాయాలు అవలంబిస్తామని ఫ్రంట్ ప్రతినిధులు బహిరంగంగా చెబుతూవచ్చారు. ఇంతవరకు ఆయవకాశం లభించలేదు. శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశానికి యింకా లేదీ నిర్ణయం కాలేదుకాని, సభల సమావేశాలు ముగియకముందు ఒకసారి అయినా జరగవచ్చును. అప్పుడు అభిశంసనతీర్మానం పెడ్తామని బెదిరిస్తున్నారు. ఈ బెదిరింపు సందర్భంలోనే 6 తేది సాయంత్రం ఏ. సి. సుబ్బారెడ్డిగారు, వల్లూరు బసవరాజుగారు ముఖ్యమంత్రి సంజీవయ్యగారిని కలుసుకొని గంటన్నరసేపు మాట్లాడారట. కొంతకాలంగా, ఫ్రంట్‌కు చెందిన కాంగ్రెసువాదుల పెత్తనంలోవున్న సహకారసంఘాలలో, యితర సంస్థలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకొనడం, వాటి నిర్వహణ దుస్సాధ్యం చేయడం లేదా వాటిలో ఫ్రంట్‌వారి స్థానే తమవర్గానికి చెందినవారిని వేయడం (ఉదాహరణ: తిరుపతి దేవస్థానసంఘం, చిత్తూరు మునిసిపాలిటీ) మొదలైన పనులు జరిగాయి. ఈ విషయాలనే ఏ. సి., బి. వి. గార్లు ముఖ్యమంత్రిగారితో చర్చించారని తెలుస్తున్నది. ఈ సందర్భంలోనే క్రొత్త మంత్రుల నియామకంగూర్చి కూడా సంభాషించివుండాలు.

మంత్రికోర్కెయులు జె. వి. నర్సింగరావుగారిని మంత్రిచేయడానికి చాలాకాలం క్రిందటే అంగీకరించారు. ఈ విషయాన్ని జమీన్‌రైతులో వ్రాశామకూడా. నర్సింగరావుగారు ఫ్రంట్ నాయకులతో అంటిపెట్టుకొనివుండడంవల్లనే ఇంతవరకు ఆయన మంత్రికాలేదు. ఇప్పడున్న సూచనల ప్రకారం ఆయన త్వరలోనే మంత్రికావచ్చునని తెలుస్తున్నది. జె. వి. నర్సింగరావుగారు మళ్లీ మంత్రికావడం, ఇంతకాలం పి.వి.రాజు వర్గానికి ససేమిరా ఇష్టంలేకుండా వుంది. కాని యిప్పుడు వారుకూడా యిందుకు సమ్మతిస్తున్నారని తెలుస్తున్నది. పి. వి. రాజుగారు యిటీవల సంజీవయ్యగారికి చాలా సన్నిహితమవుతున్నారని తెలుస్తున్నది.

—తరువాయి 12.వ పేజీలో


# శ్రీ ఏ. సి. మంత్రిత్వం - ముఖ్యమంత్రి విముఖతసడలలేదా?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడో రేపో మంత్రి అవుతారనే వదంతి ఆంధ్ర రాజధానిలోకంటే, నెల్లూరులో తీవ్రంగా వ్యాపించి, అడిగేవారికి సమాధానం చెప్పలేక పోతున్నాము.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షఎన్నిక రచ్చ లేకుండా జరిగిపోవడం, శ్రీ సుబ్బారెడ్డి తలపైవున్న టోపీనితీసి కళ్యాంరాజు నెత్తిన పెట్టడం, శ్రీ సంజీవయ్య – సుబ్బారెడ్డి ఒకరినొకరు పొగడుకుంటూ సంచరిస్తూ బయటివారికి ఎంతో సన్నిహితులుగా కనుపించడం, శ్రీ సుబ్బారెడ్డి సంజీవయ్యగారితో చాలసేపు సంప్రతింపులు జరపడం, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారి సమక్షంలో యిది పరిష్కారమై పోతుందని వార్తలు రావడం, క్రొత్తగా మంత్రులు కాగలరనేవారి జాబితాలో దినపత్రికలు శ్రీ సుబ్బారెడ్డిగారి పేరు చేర్చడం – యీ అన్ని కారణాలవల్ల సుబ్బారెడ్డిగారు మంత్రి కాగలరనే అభిప్రాయం నెల్లూరీయులలో, ముఖ్యంగా వారి అభిమానకోటిలో ప్రబలంగా ఏర్పడింది.

కాని యింతవరకు సుబ్బారెడ్డిగారు మంత్రి కాగలరనుటకు ఆధారాలు కనబడడం లేదు. హైదరాబాదునుండి తెలుస్తున్నదానినిబట్టి సుబ్బారెడ్డిగారి మంత్రిత్వం విషయంలో ముఖ్యమంత్రి విముఖాభిప్రాయంలో ఏమాత్రం సడలింపు కనబడడంలేదని, ఆ విషయంలో వారు చాల పట్టుదలగా వున్నారని అంటున్నారు. సంజీవరెడ్డిగారు వచ్చిన

—తరువాయి 12.వ పేజీలో



"ఎవరెస్ట్" "ఆస్‌బెస్టాస్ సిమెంట్" "ట్రాపోర్డషీట్స్ మరియు "బిగ్‌సిక్స్" షీట్స్ మీ ఇంటి దాదా కప్పులకు

సులభంగా బిగించ వచ్చును – చూచుటకు సొంపుగానుండును – తరుగుబడిగిపరమైనది – అవసరమౌ ఖర్చుల లేకయే చాలకాలముండును.
ఆస్‌బెస్టాస్ సిమెంట్ (ప్రైవేట్) లి., వారిచే ఇండియాలో తయారు చేయబడు చున్నది.

దొరకు చోట్లు.

బి. వెంకటరామయ్య,
పెద్దపోస్టాఫీసు యెదుట – గూడూరు.

# ఇతర జిల్లాలు

★ మద్రాసులో శ్రీ బాపినీడు జన్మదినం
★ తెనాలిలో జాషువాకి ఘనసన్మానం
★ చిత్తూరు ఛేర్మెన్‌పదవికి ఏకగ్రీవ ఎన్నిక
★ మునిసిపాలిటీకి మదనపల్లె విముఖత

## శ్రీ నాగంటి బాపినీడు జన్మదినోత్సవం

శ్రీ నాగంటి బాపినీడు గారికి 64 ఏండ్లు నిండాయి. శ్రీ బాపినీడు గారి 65 వ జన్మదినోత్సవసభ నవంబరు 30 తేదీ మద్రాసు సెంట్ మేరీస్ హాలులో, మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన జరిగింది. వారి జన్మదినోత్సవ సందర్భంగా, పలువురు ప్రముఖులు వారి దేశసేవానిరతిని ప్రశంసించారు. దేశంలోని ప్రముఖులందరూ ఆ సందర్భాన శ్రీ బాపినీడు గారికి శుభాకాంక్షలు అందజేస్తూ సందేశాలు పంపించారు.

జన్మదినోత్సవసంఘం తరఫున శ్రీ బాపినీడు దంపతులకు మద్రాసు శాసనసభ స్పీకరు డాక్టర్ యు. కృష్ణారావు నూతనవస్త్రాలను బహూకరిస్తూ, శ్రీ బాపినీడుగారు చేస్తున్న దేశసేవను, ప్రజాసేవను ప్రస్తుతించారు. డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రసంగిస్తూ, శ్రీ బాపినీడు దేశంకోసం; ముఖ్యంగా హరిజనోద్ధరణకు అమూల్యమైన


శ్రీ జాషువాకవి

సేవచేశారనీ, వారిసేవ దేశసేవకు, ప్రజాసేవకు ప్రతిరూపంగా వుందనిచెప్తూ వారి 65 వ జన్మదినోత్సవ సందర్భాన శ్రీ బాపినీడు గారికి అందజేసిన శుభాకాంక్షలు, అభినందనలువున్న గ్రంథాన్ని ఆయనకు సమర్పించారు.

మద్రాసు హోం మంత్రి శ్రీ యం. భక్తవత్సలం, సభాధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీమతి మోనా హెన్స్‌మెన్, శ్రీమతి యస్. అంబుజమ్మాళ్ శ్రీ బాపినీడు గారి సంఘసేవను, దేశసేవను, ప్రజాసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

శ్రీ నాగంటి బాపినీడు గారు సన్మానానికి సమాధానం చెప్పినతర్వాత, డాక్టర్ కే. వి. స్వామి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## తెనాలిలో జాషువాకు ఘన సన్మానం

తెనాలి పట్టణంలో పురపాలకసంఘ నాగరికరామమందిరంలో, ప్రఖ్యాత తెలుగుకవి శ్రీ గుర్రం జాషువాగారికి నవంబరు 27 తేదీ ఘనసన్మానం జరిగింది. శ్రీ జాషువా గారికి రు 1174 ల రొక్కము, దుశ్శాలువలిచ్చి సత్కరించారు. శ్రీ ఏకా ఆంజనేయులు అధ్యక్షత వహించారు. గుంటూరు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావు యీ సన్మానసభను ప్రారంభించారు. ఇంకా అనేకమంది పురప్రముఖులు, కళాకారులు, కవులు, పండితులు, శ్రీ జాషువాపై ప్రశంసలవర్షం కురిపించారు.

సన్మానసంఘం తరఫున శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి స్వాగతంచెప్తూ, సాహిత్యరంగం జాషువా రచనలు లేకుంటే అస్పృశ్యత చెందగలదంటూ, వారిని గండుకోయిలగా అభివర్ణించారు. శ్రీ సుబ్బారావు గారు, తమ ప్రారంభోపన్యాసంలో, జాషువా గారిది పాలకవిత్వమనీ, ఎక్కడకూడా నిరాశా ఒక్కటే సాంద్రత కనపడుతుందన్నారు.

శ్రీ ఏకా వారు, తమ తొలిపలుకులలో, జాషువాగారిలో "గుర్రం" పోకడ వుందన్నారు. కందులమును మెండుగాకలిగిన వినుకొండలో పుట్టిన మొండుకవిగా జాషువాను వర్ణిస్తూ, వారికవిత్వం కాలంతోపాటు ముందుకునడిచిందని, గుంటూరు హిందూకళాశాల ఉపన్యాసకులు శ్రీ అమరేంద్ర అన్నారు. శ్రీ జాషువాలో వస్తువు ప్రాశస్త్యమైనా, రచనమాత్రం కొత్తగా క్రొంగొత్తగా వుందనీ, ఆయన తన రచనలద్వారా

—తరువాయి 11 వ పేజీలో

## క్రొత్త 'డాక్టర్లు'

ఆంధ్ర శాసనసభ 34 వ స్నాతకోత్సవ సందర్భంలో ఆంధ్రగవర్నరు శ్రీ భీమసేన్ సచార్; విద్యామంత్రి శ్రీ పలుసు ప్రభాకర పట్టాభిరామారావు; శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు; ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ శ్రీ డి. సదాశివ రెడ్డిగారలు 'డాక్టర్ ఆఫ్ లెటర్స్'; కేంద్ర జలవిద్యుత్ శాఖకు చెందిన శ్రీ కె. యల్. రావుగారు 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ పట్టములతో సత్కరింపబడ్డారు.

ఈ సంవత్సరం స్వయంగా హాజరై 3323 మంది, హాజరుకాకుండ 2442 మంది—మొత్తం 5765 మంది విద్యార్థులు పట్టములను పొందారు. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి స్నాతకోపన్యాసమిచ్చారు.

స్థాపితం : 1906. హెడాఫీసు : ఉడిపి (సౌత్ఇండియా)

The Canara Banking Corporation Ltd.,

ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.

(షెడ్యూల్డు బ్యాంకు)

54 ఏండ్లుగా బాగా స్థిరపడిపోయి - ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మహారాష్ట్ర, మైసూరు, పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో పరివ్యాప్తమై వలరితగా 60 బ్రాంచిలు అల్లుకొనివుంటూ - అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపార లావాదేవీలను యీ బ్యాంకు కొనసాగిస్తున్నది. దేశమంతటా విజన్సీ ఏర్పాట్లుగూడ కలిగివున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో యీ బ్యాంకు బ్రాంచీలు

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ * నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * చీరాల * తాడిపత్రి.




# జనవాణి

## విచ్చలవిడి అయిపోయిన కల్లుగీత

రెండేళ్ళక్రితం నీరా పేరుతో ఈత, తాటి చెట్లకు సంబంధించి కల్లుగీత ప్రారంభమైతే; పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ఇంటింటా టెంకాయచెట్టుకు ఒక 'లాట్రీ' ప్రత్యక్షమవుతున్నది. ప్రతి గ్రామంలో కల్లుగీతవారు (సాటూరులు) టెంకాయకల్లుగీతకు ప్రభుత్వం అనుమతించిందని, కత్తిపిడికి (అనగా ఒకమనిషికి, ఒకదినమునకు సరిపోవుగీత—30 చెట్లుఅన్నమాట) రూ 20 లు పోలిస్ స్టేషన్లో చెల్లించవలెనని, అప్పుడు చెట్లుయిచ్చినవారి బాధ్యత ఏమి వుండదని, తాము చెట్లకు ముద్రవేయించుకుంటామని చెప్తున్నారు. టెంకాయ కల్లుగీతకు ప్రభుత్వం అనుమతించడం యథార్థమా? అదేది ఒకటి; ఒకవేళ అనుమతించివుంటే సమితులద్వారా పంచాయతీలకు తెలియజేయకుండా పోలిస్ ద్వారా కల్లుగీతవారికి ఎందుకు పంపివుంటుందనేనాటి ప్రశ్న. పేరుకు నీరాగాని, నీరాగా యెవ్వరూ వినియోగించడంలేదు. అంతా కల్లుకోసమే తాగడమూ జరుగుతున్నది. మద్యనిషేధం తెరచాటున పోలిస్ — కల్లుగీతవారి లాలూచీవల్ల జరుగుతున్న అక్రమాలకు ప్రజలు అనేక యిక్కట్లకు గురియగుచున్నారు. తోటపల్లిపాడూరు సమితివారు ఒక ప్రత్యేకసభ ఏర్పాటుచేసి, విచ్చలవిడిగా సాగుతున్న యీ కల్లుగీత వరికట్టుటకు మార్గాలు అన్వేషించవలెనని కోరుచున్నాను.

—సమితిలోని ఒక గ్రామస్థుడు.

*

## 5 వ తరగతికానిదే ఫస్టుఫారంలో చేర్చుకొనరాదు

ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి, హైస్కూళ్ళలో విద్యాప్రమాణం పడిపోవడానికి కారణం, 3వ తరగతి అయినంతనే ప్రయివేటు చెప్పించుకొని నేరుగా ఫస్టుఫారంలో చేరడమేనని నా అభిప్రాయం. ఫస్టుఫారంలోచేరే ప్రతి విద్యార్థి "ప్రయివేట్ స్టడీ" అనిచెప్పి చేరుతున్నాడు. ఒక్క నెల్లూరు పట్టణాన్నే తీసుకోండి. ఇచ్చట 7 హైస్కూళ్ళు, 2 మిడిల్‌స్కూళ్ళు, 3 హయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్ళు వున్నాయి. ఒక్కొక్క స్కూలులో సగటున 100 మంది ఫస్టుఫారం ప్రవేశ పరీక్షకు హాజరౌతున్నారు. అంటే ప్రతిసంవత్సరం 1000 మందికి తక్కువ లేకుండా చేరుతున్నారన్నమాట. నిర్బంధ ప్రాథమిక విద్య అమలులోవున్న యీ పట్టణంలో ఏ పాఠశాలలోను చదువకుండ పెద్దవాంగి మొదటి ఫారమునకు హాజరౌతున్నారంటే విద్యాశాఖాధికారులు, ఆయా పాఠశాలల హెడ్మాస్టరులు ఏమ్మ చేస్తున్నారో? ఇంత గ్రుడ్డితనమా?

ప్రభుత్వం నిర్ణయించిన విద్యాప్రణాళిక, శిక్షణపొందిన ఉపాధ్యాయులు, పురపాలకసంఘం — విద్యాశాఖాధికారులు ఆలనా

—తరువాయి 11.వ పేజీలో

# పల్లెలు

## అరవిల్లిపాడు సభలు

దగ్గితాలూకా స్వతంత్ర పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశం గత 28 తేదీ చక్కగా జరిగింది. తాలూకాలోని వివిధ ప్రాంతాలనుండి 50 మందికిపైగా హాజరైరి. రాష్ట్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, నెల్లూరుజిల్లా పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి, వాకాటి పంజీవశెట్టి, ధవెంకల నరసింహం ప్రభృతి నాయకులు సభలో ప్రసంగించిరి. సమావేశకర్త శ్రీ చెన్నారెడ్డి నరసింహారావు చక్కని ఏర్పాట్లుచేసిరి.

దగ్గితాలూకా వెనుకబడినజాతుల మహాసభకూడా ఆరోజు అచ్చటే, కనిగిరి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దేవిరెడ్డి లక్ష్మిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. న్యాయవాది, జిల్లా వెనుకబడినజాతుల సంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ బత్తుల చినపుల్లయ్యగారు సభను ప్రారంభించారు. శ్రీయుతులు రామచంద్రారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, నరసింహంగారలు ప్రసంగిస్తూ, వెనుకబడినజాతుల పుద్ధరణకు స్వతం

—తరువాయి 10వ పేజీలో

★

### భోపాల్ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

★

ఇటీవల ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూచే భోపాల్ లో ప్రారంభోత్సవం గావించబడిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ. ఆసియాలోకంతా యిది పెద్ద ఫ్యాక్టరీ. ఈ చిత్రంలో పైన ఫ్యాక్టరీని; క్రింద — ఫ్యాక్టరీలో జరుగుతున్న పనిని పరిశీలిస్తున్న శ్రీ నెహ్రూను చూడవచ్చు.

★



# అతివృష్టి ఫలితంగా జిల్లాలో పైర్లకు తెగుళ్లు

# మోము పిప్పికితోడు రెల్లరాల్చు పురుగువచ్చు ప్రమాదం

ఈ సంవత్సరం అదునుకు పడని మొలగొలుకు, యితర వరిపైరు పూర్తిగా దెబ్బతిన్నవి. ప్రారంభంలో చిత్తకార్తెలోగూడా వర్షాలు లేక విపరీతమైన ఎండలకు కొంత చావగా, మిగిలినది అతివృష్టికి నలిగి, మోముపిప్పి దుంపతెగుళ్లకు గురియై బీభత్సంపట్టిపోయింది. ఈ తెగుళ్లు ఒక్క నెల్లూరు కోవూరు తాలూకాలలోనేగాదు, కావలి కందుకూరు కనిగిరి వెంకటగిరితాలూకాలలోగూడా తీవ్రంగా వ్యాపించివున్నట్లు తెలుస్తున్నది. తెగుళ్లకు గురియైన విస్తీర్ణం 5000 ఎకరాలుంటుందని జిల్లా వ్యవసాయశాఖ ముందు అంచనా వేసిందిగాని, యిప్పుడు అది ఏమూడు నాలుగు రెట్లుగా పెరిగింది.

మోముపిప్పికి తోడు ఆందోళన కల్గిస్తున్న మరొక అంశం, అతివృష్టిమూలంగా, మూడునాలుగు సంవత్సరాల క్రితం వచ్చినట్లు, పైరును రెల్ల రాల్చేపురుగు ఆశించే ప్రమాదముండడం. దీని నివారణకు ముందుజాగ్రత్తగా వ్యవసాయశాఖ హెచ్చరికజేసింది.

మఖకార్తెలో పెట్టిన మొలగొలుకుల తప్ప, తక్కినవి దాదాపు పూర్తిగా నష్టమేనని చెప్పవలసివుంటుంది. నెల్లూరు కోవూరు తాలూకాలలోని తరాన్ని గ్రామాలలో యీ తెగుళ్లు ఎక్కువగావున్నవి. అనూరాధ వర్షాలకు తెగుళ్లు పోతవన్నారు గాని పోలేదు ఎక్కువవుతున్నట్లు ఏ రైతును విచారించినా చెప్తున్నాడు. ఎండ్రిను, గమాక్సిను విస్తారంగా ఉపయోగింపబడుతున్నవి. ఒక్క కావలిలోనే షుమారు 400 బస్తాల గమాక్సిన్ పక్షంలో ఖర్చయిపోయిందంటే, తెగుళ్లతీవ్రత తెలుసుకోవచ్చు. నెల్లూరు కోవూరు తాలూకాలలో ఎండ్రిను ఎక్కువ ఉపయోగిస్తున్నారు.

వ్యవసాయశాఖ తెగుళ్ల నిరోధానికి తోడ్పాటు అందిస్తున్నది. కాని ఏఏ గ్రామంలో ఎన్నెన్ని ఎకరాలు యీ తెగుళ్లకు గురైనై నష్టపడింది రివిన్యూశాఖవద్ద గాని, వ్యవసాయశాఖవద్దగాని వివరాలు లభించడంలేదు. ఇప్పుడైనా కలెక్టరు యీ వివరాలను సేకరించి తెగుళ్లవల్ల జరిగిన నష్టాన్ని అంచనావేసి, ప్రభుత్వానికి తెల్పి, రైతులకు తగిన సహాయంచేయడం అవసరం.

మూడేళ్లక్రితం వచ్చినట్లు యీ సంవత్సరం గూడా రెల్లరాల్చుపురుగు రావచ్చునని, అది డిసెంబరు 20 తేది నుండి వచ్చే ప్రమాదమున్నదని, 10% గమాక్సిన్ ఎకరాకు 30 నుండి 40 పౌనులు లేక ఎండ్రిను ఔన్సు 4 గాలన్ల నీటితో కలిపి ఎకరాకు 12 నుండి 15 ఔన్సులవరకు వాడవలెనని జిల్లా వ్యవసాయశాఖ హెచ్చరిస్తున్నది. రైతులు జాగ్రత్త వహించడం మంచిది.

ఎట్లయితేనేమి మొదట అనావృష్టివల్ల, తర్వాత అతివృష్టివల్ల, పిమ్మట తెగుళ్లవల్ల యీ సంవత్సరం నెల్లూరుజిల్లాఅంతా పూర్తిగా నష్టానికి గురియైనది.

గతవారం దక్షిణ తాలూకాలలో జరిగిన నష్టం వార్తలు ప్రకటించాము. ఈవారం గతనెల అతివృష్టికి ఉత్తరతాలూకాల పరిస్థితి యిస్తున్నాము.

## ఉత్తర తాలూకాల పరిస్థితి

ఆశ్లేష, మఖ కార్తెలలో వర్షం లేనందున సజ్జపంట పోయిందని; స్వాతి, విశాఖ వర్షాలకు జొన్న కన్నుమూసుకపోయి గింజ కట్టలేదని; వరిగ వగైరాలు వేయుటకు వీలులేకుండా పోయిందని; కనుపుగల్లు చెరువు తెగిపోయిందని; ఈ సంవత్సరంగూడా క్షామ మేనని దర్శి కాపనసభ్యుడు శ్రీ డి. వి. రమణారెడ్డిగారు తెలియజేస్తున్నారు.

జొన్నకు తెగులు పట్టి నాలుగోవంతు పంటగూడా లేదని; చెరువులకు నీరువచ్చి, తోపజలకు గండ్లు పోయిందనే ధైర్యం వచ్చిం

—తరువాయి 10-వ పేజీలో


ఆసుపత్రి సామానుల సప్లయికి

## టెండరు నోటీసు

★ ★ ★ ★

1961—62 సంవత్సరమునకు ఆహారపదార్థములు యితర ఆస్పత్రి సామానులు సప్లయి చేయుటకు టెండర్లు

1961-వ సంవత్సరము ఏప్రిల్ 1-వ తేది మొదలు 1962-వ సంవత్సరము మార్చి 31-వ తేది వరకు నెల్లూరు గవర్నమెంటు వెల్ ఫేర్ ఫండు ట్యూబరుకులోసిస్ ఆస్పత్రిలోని రోగులకు కావలసిన ఆహారపదార్థములు యితర సామగ్రిన్ని సప్లయి చేయుటకు సీలుచేసిన ఘాస్తలకీటు టెండర్లు 2-1-1961 తేది సోమవారము మధ్యాహ్నము 2 గంటల వరకు ఆస్పత్రి సూపరింటెండెంటు వారు తీసుకొనెదరు.

టెండరు ఫారములు - సప్లయి కావలసిన సామానుల జాబితా - షరతులు వగైరాలు కావలసినవారు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి XXVII మెడికల్ "బి" మిసలేనియస్ ఆకౌంటు ఖాతాలో ఒక్కొక్క సెట్టు టెండరుఫారమునకు రూ. 2/- లు (రూపాయలు రెండు) చలానాద్వారా జమకట్టి, సదరు చలానారశీదును ఒక దరఖాస్తుకు జతపరచి యీ క్రింద సంతకము చేసినయుండు వారి ఆఫీసులో యిచ్చి సదరు ఫారములు పొందవచ్చును. ఫారములు పొందుటకు మూడు అణాకముకమ్ము క్రింద ఒక రూపాయకు 0-03 న. పై. చొప్పున వసూలు చెల్లించవలెను.

1-10-60 తేదివగాని, తరువాత గాని తహసిల్దారుగారిచే సంతకము చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేటు లేక గెజెటెడ్ ఆఫీసరుచేత ధ్రువపరచబడిన సర్టిఫికేటు నకలుగాని, టెండరుతో జతపరచి పంపవలెను. ఆదాయపుపన్ను, అమ్మకపుపన్ను కట్టినట్టు వంటి సర్టిఫికేట్లు ఆయా ఆఫీసులనుండి పొంది, టెండరుకు జతపరచి పంపవలెను.

—ఎ. ధాసనారాయణరావు - సూపరింటెండెంటు,

గవర్నమెంటు వెల్ ఫేర్ ఫండు టి. బి. అండ్ చెస్టుడిసీజస్ ఆస్పత్రి - నెల్లూరు.

